# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 06-05-2025 పేజీలు : 6


## ఉగ్రవాది లాగా భాష మాట్లాడిన బండి సంజయ్

**సీపిఐ జాతీయ కార్యక సభ్యులు చాడవెంకటరెడ్డి**




# ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్లు

- -ఈ నెల 21తో ముగియనున్న గడువు
- -షెడ్యూల్ ప్రకటించిన ఉన్నత విద్యా మండలి
- - మూడు దశల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు
- - వచ్చేనెల 30 నుంచి ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు



వరంగల్, మే 5: రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీ సెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన ఈ నెల 2న షెడ్యూ ల్ విడుదల చేశారు. 'దోస్త్' ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో బకెట్ సిస్టమ్, రిజ ర్వేషన్లతో ప్రవేశాలు చేపట్టనున్నా రు. రాష్ట్రంలోని 908 ప్రభుత్వ, ప్రైవ్రేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లోని 3,93,467 సీట్ల కోసం తొలి దశ రిజిస్ట్రేషన్లు ఈ నెల 3 నుంచి ప్రారంభమై, మూడు విడతల్లో కొనసాగను న్నా యి.

అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాగానే జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీ డియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకుంటే, మార్కుల ఆధారంగా ప్రవేశాలు చేపడతారు.

**జిల్లాలో ఏడువేల సీట్లు అందుబాటులో....**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మొత్తం 7,500 వరకు సీట్లు అందుబాటులో ఉన్నా యి. జిల్లా మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లం పల్లి పట్టణాల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రైవేటు కళాశా లలు 15 వరకు ఉన్నాయి. డిగ్రీ స్థాయిలో అన్ని గ్రూ పుల్లో చేరేందుకు విద్యార్థులు 'దోస్త్' ద్వారా దరఖా స్తులు చేసుకోవలసి ఉంటుంది. ఇందు కోసం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యా ర్థులు మొదటి దశలో రూ. 200 ఫీజు చెల్లించి రిజి స్ట్రేషన్ చేసుకోవాలి.

మిగతా 7లో...

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

# అధిక మెజార్టీతో గెలిపించాలి

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

పాలకుర్తి మే 05/ ప్రజా జ్యోతి
రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక విస్తృత స్థాయి సమావేశనికి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ( వరంగల్) రాయపర్తి (మహబూబాబాద్) తొర్రూర్, పెద్ద వంగర (జనగామ ) పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ముఖ్య




కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది.

మిగతా 4లో...

## దామెరలో ఖాతాదారులకు బ్యాంక్ సేవలు అందించాలి..

**టిజిబి జనరల్ మేనజర్ కు వినతి పత్రం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**



దామెర, మే 05 (ప్రజా జ్యోతి): దామెర మండల కేంద్రంలో బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కోరారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ) ప్రధాన కార్యాలయంలోని జనరల్ మేనేజర్(1), టి.చంద్రశేఖర్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కలిశారు.

మిగతా 7లో...

# జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రారంభమైన ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**పిల్లల్లో మానసిక,శారీరక వికాసం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయి. ఎం ఈ ఓ సరళ**

**క్రీడా, సాంస్కృతిక , విద్యాపర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ:హెచ్ఎం జయ**

**చెన్నారావుపేట మే 5 (ప్రజాజ్యోతి)** మొన్నటివరకు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు ఇప్పుడు సెలవుల్లో ఆట,పాటలతో సరదాగా గడుపుటకు ఉచిత వేసవి శిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బైరి సరళ తెలిపారు. ఈరోజు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సరళ మాట్లాడుతూ పిల్లల్లో మానసికోల్లాసం, ఆటల్లో నైపుణ్యం కోసం ఈ రోజు నుంచి మొదలై 15 రోజులపాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి, హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు. వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా, సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నలుగురు వాలంటీర్లను నియమించామని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం,చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్



,సైన్స్ ఎక్స్పరిమెంట్ మున్నగు అంశాలపై ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని, విద్యార్థులందరికీ పౌష్టికాహారమైన స్నాక్స్ అందజేస్తామని హెచ్ఎం జయ తెలిపారు. కళాజాత బృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషా మియా, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

**- ఒకరిపై కేసు నమోదు**



**వాజేడు, మే 05, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం....వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద 163వ జాతీయ రహదారిపై సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులతో వాహన తనిఖీలు చేస్తుండగా గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ పై పోలీసు వారిని చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని అతనిని విచారించగా గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన కారం లచ్చిరాం(60), ఎఫ్ జెడ్-ఎస్ యమహా కంపెనీకి చెందిన టిఎస్ 25బి 9937 నెంబర్ గల బైక్ పై 20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను చత్తీస్గఢ్ నుండి తీసుకొస్తున్నట్టు తెలిపాడని, అతనిని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అలాగే ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ఎవరైనా అమ్మిన, తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాకూబ్ పాషా, హెడ్ కానిస్టేబుల్ చంద్రప్రకాష్, నిస్సార్ ఆలీ, కానిస్టేబుల్ మిరాజ్, నరేష్, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవాళి విముక్తికి మార్గం సిపిఐ ( ఎమ్మెల్) లిబరేషన్



**పాలకుర్తి మే 05( ప్రజాజ్యోతి)** ప్రపంచ మానవాళి విముక్తికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, మార్క్సిజం ని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. సోమవారం నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో లిబరేషన్ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్క్సిజం మార్చి వేసిందని, కమ్యూనిస్టు ప్రణాళిక, పెట్టుబడి గ్రంథాలు కార్మిక లోకాన్ని మేల్కొల్పాయని గుర్తు చేశారు. మార్క్సిజానికి కాలం చెల్లిందన్న పెట్టుబడి దారి దేశాలు నేడు సంక్షోభం నుంచి బయటపడినందుకు మార్క్స్ రచనలను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. దోపిడి నుంచి ప్రజలను విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ అందించారని, ఈ మానవ సమాజం ఉన్నత కాలం ఆ సిద్ధాంతం సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని తెలిపారు. నేడు భారతదేశంలో ఫాసిస్టు శక్తుల చేతిలో పరిపాలన ఉందని, ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురవుతున్నారని, ఫాసిస్ట్ శక్తులను ఎదిరించి నిలబడేది ఎర్రజెండాయేనని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి కార్మిక వర్గ శ్రేయ రాజ్యం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రజిత, జీడి సోమయ్య, మహంకాళి శ్రీనివాస్, కొనకటి కలింగరాజు, సారయ్య, బాబు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తొర్రూరు, మే 5 (ప్రజా జ్యోతి)**



తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్ లో 2003-04బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పట్టణ కేంద్రంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసు కున్నారు.ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు శారద హై స్కూల్ హెచ్ఎం టి.శారద లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది.ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్గా పూర్వ మోడల్ అధ్యాపకుడు

**చెన్నరావుపేట మే5( ప్రజా జ్యోతి)**




ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైన ర్ గా అమీనాబాద్ మోడల్ స్కూల్లో పూర్వ తెలుగు అధ్యాపకుడిగా పనిచేసిన పరచా వెంకటేశ్వర్లును గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ మరియు లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98% స్కిల్ అచీవర్గా గుర్తించామని పేర్కొంటూ నిన్న ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. వివిధ సంస్థలు, వ్యక్తులు మీరు సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.

# మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, మే 5( ప్రజాజ్యోతి)**

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి. బైక్ యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది. వారి పార్థివ దేహానికి నివాళులర్పించి పూలమాలవేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్. మరియు మండల కో ఆర్డనేటర్ మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ ముసిపట్ల విజయ్ . మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకురాలు ధోనికల రమాదేవి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి సదానందం. కుమార్ అందుబాటులో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



తొర్రూరు, మే 5 (ప్రజా జ్యోతి)

తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో రాజకీయకక్షతో అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయని ఘటన పై విచారణ జరిపి న్యాయం చేయాలేని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు మండల ఎంపీడీవో పూర్ణచందర్ కు పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో రాజకీయ కక్షల కారణంగా ఓ అర్హుడైన బీజేపీ నాయకుడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినా దానిని గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆయన బిజెపి నాయకుడంటూ సర్వే చేసిన అధికారులను ఎమ్మెల్యే పీఏ తో ఫోన్ చేయించి తీవ్రంగా ఒత్తిడి చేసి, మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను తీయించారు. ఈ ఘటనపై బిజెపి కార్యకర్తలు మండిపడుతూ, అర్హత ఉన్న వ్యక్తికి రాజకీయ విద్వేషంతో ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,సామాజిక సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులందరికీ సమానంగా పథకాలు వర్తించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కోరారు. అర్హులైన వారికి కాకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గా ఉన్న వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ఇచ్చుకోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు మున్సిపల్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ , మండలం ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న గౌడ్, దేవరకొండ విష్ణువర్ధన్ చారి మంగళ పెల్లి యాకయ్య,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,మార్క సందీప్, గోనే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**- ఖాళీ బిందెలతో మహిళల నిరసన.. - రోడ్డుపై బైఠాయించి ధర్నా**

గార్ల,మే 5(ప్రజా జ్యోతి)

గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధి లోని మహిళలు మంచినీటి కోసం సోమవారం రోడ్డెక్కారు. మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు దాదాపు రెండు గంటల పాటు ఖాళీ బిందెలతో వారి గ్రామ రహదారి పై మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల గా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతి పంపులు కూడా పనిచేయడం లేదని, దీంతో మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కొన్ని రోజుల క్రితం అధికారులకు విన్నవించినా తూతూమంత్రంగా వచ్చి మరమ్మతులు చేశారు. .ఆ తరువాత రోజు ఒక రోజే నీళ్లు వచ్చాయి.ఆ తర్వాత రోజు నుండి ఎప్పటి లాగానే నీరు రావడంలేదని మహిళలు ఆరోపించారు.మహిళలు నిండు వేసవి లో ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలిపిన ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం గమనార్హం



.అధికారులు స్పందించకపోతే దశల వారీ గా నిరసనలు చేస్తాం అని మహిళలు తెలిపారు.ఈ కార్యక్రమం కనకమ్మ, బండ్ల వెంకటమ్మ, మేకపోతుల రాజా,సిహెచ్ ఉమా,టి.రమాదేవి, టి.నాగలక్ష్మి,పోలంపల్లి ఉపేంద్ర, కట్ల లక్ష్మమ్మ, పునమ్ లలితమ్మ, పునం యశోద, పరిణయం లక్ష్మి, మోకాల యశోద, తాటి పిచ్చమ్మ, జలగం సురాంబా, పునమ్ నాగమణి, సుధా, ఎల్లమ్మ, ఆదిలక్ష్మి, పోలంపల్లి ఎల్లయ్య, కే.ఉప్పలయ్య, సురేష్, బి.కొండలరావు, సాగర్, వీరేశం, పూజెం నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిరి పుత్రుని వరించిన డాక్టరేట్ అవార్డు

**భూక్య రాజేష్ నాయక్ సేవల కు గుర్తింపు**

**-అవార్డు ప్రధానం చేసిన హెూప్ థియలాజికల్ యూనివర్సిటీ**

**-రాజేష్ నాయక్ కు అభినందనలు తెలుపుతున్న రాయపర్తి మండల ప్రజలు**

రాయపర్తి, మే 5, ప్రజాజ్యోతి



విద్యార్థి దశ నుండే ప్రజాసేవపై మక్కువ.. అనుదినం అభాగ్యులకు అండగా ఉంటూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ.. నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ అనుక్షణం ప్రజాసేవకై తపించే గిరి పుత్రుడు భూక్య రాజేష్ నాయక్ కు డాక్టరేట్ అవార్డు వరించింది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని సన్నూరు గ్రామ శివారు బాలు నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్య రాజేందర్ - కౌసల్య దంపతుల కుమారుడు భూక్య రాజేష్ నాయక్ చదువుతున్న రోజుల నుండి విద్యార్థి సంఘాలో పనిచేస్తూ విద్యార్థులకు అండగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి ఉన్నత చదువుల కోసం హన్మకొండ, హైదరాబాద్ పట్టణాలకు వెళ్ళాడు. అయినప్పటికీ సేవా భావాన్ని మర్చిపోకుండా నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ ఇస్తూ అనేక కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందేల అవగాహన కల్పిస్తున్నారు. నిరాశ్రయులకు చేయూతను అందిస్తూ నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతు న్నారు. ఈ తంతు కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉన్నారు. రాజేష్ నాయక్ సేవ దృక్పథాన్ని గుర్తించిన హెూప్ థియలాజికల్ యూనివర్సిటీ డాక్టర్ అఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ను హైదరాబాద్ లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ లో గత ఆదివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ టి యూ నేషనల్ డైరెక్టర్ పండు ప్రేమ్ కుమార్, మాజీ మంత్రి వెనుగోపాల్ చారి, రిటైర్డ్ జడ్జ్ మధుసూదన్, మాజీ ఐఏఎస్ చంద్రవర్ధన్ రాజేష్ నాయక్ ను అభినందించారు.

## వెంకటాపురంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు

వెంకటాపురం,మే 5 (ప్రజాజ్యోతి) :



ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈనెల 1నుండి 7 వరకు జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎన్పీడీసీఎల్ సంస్థ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ కార్మికులు,స్థానిక రైతులతో విద్యుత్ వినియోగించు కుంటున్న క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,తదితర అంశాలపై క్లుప్తంగా అవగాహన కల్పించడం జరిగింది.అందులో భాగంగా సిబ్బంది విద్యుత్తు మరమ్మత్తులు,లైను నియంత్రికల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలపడం జరిగింది.రైతులు కూడా వారి వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద మోటర్ల నియంత్రికలు,లైను తదితర పరికరాల వద్ద లోపాలు ఏర్పడినట్లయితే విధిగా విద్యుత్ సిబ్బందికి తెలియజేసి వారి సహకారంతో విద్యుత్తును పునరుద్ధరించు కోవాలని తెలిపారు.సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని రిపేర్లు తదితర పనులు చేయవలెనని ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి తెలియపరిచారు.ఇట్టి కార్యక్రమంలో వెంకటాపురం ఏఈ హనుమాన్ దాస్,సబ్ ఇంజనీర్ సూర్య ప్రకాష్,సిబ్బంది ఫరీద్,పాషా,దిలీప్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట మే5( ప్రజా జ్యోతి)

కళ్యాణ లక్ష్మీ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులని లబ్ది దారులకు ఎమ్మెల్యే దొంతి పంపిణీ చేసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడ పిల్లలకు పెళ్లి చేసిన అనంతరం తల్లిదండ్రులకు ఆర్థిక భారం ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ ద్వారా పేదలను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందిస్తుంది. అలాగే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎమ్మెల్యే దొంతి అన్నారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాజీ ఎంపీపీ జిల్లా కార్యదర్శి మండల ఉపాధ్యక్షుడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్ గోదాములపై చర్యలు తీసుకోవాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

భూపాలపల్లి రూరల్ మే 5 (ప్రజాజ్యోతి)



జిల్లాలో గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయి స్తున్న గ్యాస్ గోదాం యజమానులపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల్లో గ్యాస్ సిలిండర్లను వినియోగదారులు ఆన్లైన్లో బుక్ చేసుకున్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ వంద రూపాయల నుండి 200 రూపాయల వరకు దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై గతంలో సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని అన్నారు. చూసి చూడనట్లు వివరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి, సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

# అధిక మెజార్టీతో గెలిపించాలి

### వరంగల్ ఎంపీ కడియం కావ్య



పాలకుర్తి మే 05/ ప్రజా జ్యోతి/ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక విస్తృత స్థాయి సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ( వరంగల్) రాయపర్తి (మహబూబాబాద్) తొర్రూర్, పెద్ద వంగర (జనగామ ) పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లాల ఇన్చార్జ్లు వరంగల్ జిల్లా అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగామ జిల్లా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకాన్ని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా పొట్ల నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, పాల్గొన్న సమావేశంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులకు అవకాశం కల్పిస్తామని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని,కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి స్థానిక ఎన్నికలలో అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్య దర్శులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు,, మహిళా సంగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### మగ్దుంపురం తాటి వనమును ధ్వంసం చేసిన జయముకి కాలేజీ యాజమాన్యం..

**నర్సంపేట, ప్రజాజ్యోతి**



నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామం శివారుకు ఉన్న జయముకి కాలేజ్ ఆవరణంలో వున్న తాటి వనంలోని తాటి చెట్లను ఎన్నో సంవత్సరాలుగా మగ్దుంపురం గీత కార్మికులు కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గౌడ సంఘానికి తెలియజేయకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా దాదాపు 150 పై చిలుకు పెద్ద పెద్ద తాటి చెట్లను, బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు జయముకి కాలేజీ యాజమాన్యాన్ని వివరణ అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా సమాధానం చెప్పారు.

# చేతికందిన మక్కలు కళ్ల ముందే దగ్ధం..

**బోరున విలపించిన రైతులు..!**

**-ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**-బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్**

**-భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఇప్పటి వరకు స్పందించని వ్యవసాయ అధికారులు..**



**సంగెం/గీసుగొండ,మే05(ప్రజాజ్యోతి):** మండలంలోని మొగిలిచర్లలో ఆదివారం రాత్రి రోడ్డు పై ఆరబెట్టుకున్న మక్కలు దగ్ధమయ్యాయి.గాలి దుమారంతో వీచడంతో నిప్పురవ్వ పడి మక్కలు పూర్తిగా దగ్ధమై అగ్నికి ఆహుతయ్యాయి.భారీ గాలి వీయటంతో మంటలు పెద్ద మొత్తంలో ఎగిసి పడ్డాయి.చేతికందిన పంట కళ్ళ ముందే కాలుతుంటే రైతులు చేసేదేమి లేక బోరున విలపించారు

**ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

మొగిలిచెర్ల శివారులో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న చేను,ధాన్యాన్ని పరిశీలించి,రైతులతో మాట్లాడి ఓదార్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..ప్రమాదవశాత్తూ జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతులకు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతయ్యాయి.సుమారు 40 ఎకరాలకు మంటలు విస్తరించి రూ.20లక్షల విలువచేసే పంట బూడిద అయిందన్నారు.ఆరుగాలం కష్టం చేస్తే చేతికి వచ్చిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ఈ ప్రభుత్వం ఆలోచించాలని,ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు ఈ రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని అన్నారు.ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.ఇంత పెద్ద అగ్నిప్రమాదం జరిగితే ఇంతవరకు వ్యవసాయ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించలేదని రైతులు వాపోతున్నారని అన్నారు.బీఆరెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని అన్నారు.రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుతెరిచి అగ్నిప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలు వివరాలు సేకరించి ఆ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట,ప్రజాజ్యోతి**

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన రెండు కోట్ల నలభై లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముభరక్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎమ్మార్వోలు, ఇతర అధికారులు అధికారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల నూతన డైరీ ఆవిష్కరణ




**పాలకుర్తి మే 05 (ప్రజా జ్యోతి):** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన డైరీని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,,జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి టీడబ్ల్యూజేఏ నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా టి డబ్ల్యు జేఏ అధ్యక్షులు ధరావత్ అశోక్ నాయక్,ఉపాధ్యక్షులు దేవోజీ నాయక్, ప్రధాన కార్యదర్శి ధీరావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాల్లో పని చేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు గుర్తించి సహాయ సహకారాలు అందజేయాలని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు జర్నలిస్టులకు అందించాలని తెలిపారు.

## నేషనల్ హై వేపై ఘోర రోడ్డుప్రమాదం మహిళా మృతి

**రఘునాథపల్లి, మే 5 ( ప్రజాజ్యోతి)**



హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారి రక్తమోడుతోంది. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటూ.. ప్రాణాలు బలవుతున్నాయి. గత 15 రోజుల లో ఐదుకు పైగా ఘటనలు చోటుచేసుకోగా.. తాజాగా రఘునాథపల్లి మండలంలో గోవర్ధనగిరి గ్రామ బస్టాండ్ సమీపంలో మరో ప్రమాదం జరిగింది. సోమవారం మధ్యాహ్నం బైక్ పై అన్నాచెల్లెలు మట్టెవాడ విజయ, లింగస్వామి వెళ్తుండగా. వెనుక నుంచి కారు ఢీకొనగా.. అక్కడికక్కడే విజయ మృతి చెందింది. బైక్ నడుపుతున్న వ్యక్తి లింగ స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలు గ్రామం స్టేషన్ ఘన్ పూర్ మండలం చాగల్ గ్రామం. క్షతగాత్రుడిది కొమ్మల్ల గ్రామం. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటినా ఘటన స్థలానికి చేరుకున్నారు. జనగామ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ ప్రమాద తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం**



**నర్సంపేట, ప్రజాజ్యోతి**

జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం బీజేపీ నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ.మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం, ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహరాములు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ బంగ్లాదేశ్ అక్రమవలస దారులను వెంటనే అరికట్టాలి

**భారతీయ జనతా పార్టీ**



**పాలకుర్తి మే 05/ ప్రజా జ్యోతి**

పాకిస్తాన్, బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను అరికట్టి వెనక్కి పంపించలని దేశ భద్రతకు ప్రమాదం ఉందని తెలిపారు.భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి హేందర్ మాట్లాడుతూ మండల ప్రాంతంలో కూడా అక్రమంగా వలస వచ్చు భారత పౌరసత్వం లేకుండానే సంక్షేమ పథకాలు పొందుతున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్ పౌరులు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని వారి వల్ల రాష్ట్ర , దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వారిని గుర్తించి వారి దేశాలకు పంపించాలని డిమాండ్ చేశారు వారు స్థానికుల సహాయంతో తప్పుడు పత్రాలు సమర్పించే ఆధార్ కార్డు రేషన్ కార్డులు పొంది ఉన్నారని వారిని గుర్తించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు వెంటనే వారి సంక్షేమ పథకాలను రద్దు చేసి విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ విన్నవించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ ,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, ఈర్ల రాజు,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మామిండ్ల వెంకన్న, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు ,లకావత్ రవి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండీ నజీర్,మండల,సీనియర్ నాయకులు పెద్దపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**గణపురం బిఆర్ఎస్అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి మే 05**

గణపురం మండల కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, నిండు నూరేళ్ళు ప్రజా సేవలో ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పనిచేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పోలసాని నరసింహా రావు, బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, నాయకులు బైరాగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, బీఆర్ఎస్ యూత్ నాయకులు, ఆయా గ్రామాల గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో హనుమాన్ మాలాధారణ భక్తుల పూజలు



**గణపురం ప్రజాజ్యోతి మే 05** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం పర్వదినం సందర్భంగా శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయ కుటీరం హనుమాన్ మాలాధారణ భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట గణపతి, నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# చెరువు నుండి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్న ఐబీ అధికారులు



**గణపురం ప్రజాజ్యోతి మే 05**

గణప సముద్రం సరస్సు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను సోమవారం ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. బురకాయల గూడెం శివారులోని సరస్సు వద్ద జెసిబి ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి చేరుకొని జెసిబి ట్రాక్టర్లను నిలిపివేశారు. దీంతో సదరు మట్టి తరలిస్తున్న వ్యక్తులు అధికారులను లెక్కచేయకుండా మాట్లాడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాక్టర్లను జెసిబి ని అక్కడి నుండి పంపించి వేశారు. ఈ సందర్భంగా ఐ బి ఈ ఈ బస ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా చెరువు నుండి మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# వధూవరుల ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి మే 05**

గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన నిర్మల తావూరియా ద్వితీయ పుత్రుడు మధుకర్ వెడ్స్ సంధ్య వివాహ వేడుకలకు సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింగ రావు, ఈడబోయిన సంతోష్, జలిగా రవి తదితరులు పాల్గొన్నారు.



# "ముదిరాజు హక్కులు"..కై తగ్గేదేలే..!

**-మేమేంతో.. మాకంతా కావాలి**

**-ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రకు జననీరజనం పలుకుతున్న ముదిరాజులు**

**-ముదిరాజ్ లు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి**

**-ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ ఏలో చేర్చాలి..**

**-ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు డిమాండ్**





**వరంగల్,మే05(ప్రజాజ్యోతి):**
అమరవీరుల స్థూపం వద్దకు చేరిన ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర చేరిన సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజ్ కులమని,కాని రిజర్వేషన్ ఫలాలు, రాజ్యాధికారం అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ ముదిరాజ్ అన్నారు.15 రోజుల క్రితం మేడారం సమక్క-సారలమ్మల ఆశీర్వాదంతో ప్రారంభమైన యాత్ర..దిగ్విజయంగా సాగుతోంది.పాదయాత్ర మేడారం నుంచి ములుగు, నల్లబెల్లి,నర్సంపేట మీదుగా వరంగల్ కు చేరుకుంది. మండుటెండలను సైతం లెక్క చేయకుండా.. అలుపెరగక ముందుకుసాగాడు యువరాజు.ఆదివారం సాయంత్రం దారం ముదిరాజ్ యువరాజ్ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..అక్కడి నుంచి అమర వీరుల స్థూపం వరకూ ర్యాలీ తీశారు.అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ముదిరాజ్ ల ఆత్మగౌరవం కోసం పాదయాత్ర చేపట్టానన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని,అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా మేమెంతో..మాకంతా రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వకపోతే..పార్టీలకు బుద్ధిచెబుతామని పేర్కొన్నారు.ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలన్నారు.ముదిరాజ్ కార్పొరేషన్ కే ఏడాదికి రూ.1000 కోట్లు కేటాయించాలని,75 % సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలన్నారు.50ఏళ్లు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.18 ఏళ్లు నిండి ప్రతి ముదిరాజ్ యువకుడికి చెరువు శిఖంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ పోరాటం ఆగదు అని తెలిపారు.హైదరాబాద్ వరకు కొనసాగుతుంది అని అన్నారు.కాలు బెనకడం వల్ల వారం రోజుల తర్వాత మళ్ళీ అమరవీరుల స్థూపం నుండి ముదిరాజ్ ల ఆత్మ గౌరవ పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.

**ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రడం భరత్..**

ముదిరాజుల ఆత్మగౌరవ పాదయాత్రకు ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భరత్ తన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రడం భరత్ మాట్లాడుతూ..ముదిరాజ్ ల న్యాయమైన డైమండ్ నీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్క రాములు,లక్క సుధాకర్,అశోక్ భిక్షపతి,వెను రమేష్,కొక్కు భిక్షపతి,చేరాలు, ధనలక్ష్మి,కళావతి, నాగరాజు,జంపన్న బోయిని రాజు,సురేష్,అజయ్,1000 మంది ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు

## వింత ప్రకృతి ఘటన ఉసిరి చెట్టుకు కల్లు పారిన అబ్బురం!

**భీమదేవరపల్లి మే 05 ప్రజాజ్యోతి**



పెద్ద ప్రకృతి ఘటన ఉసిరి చెట్టుకు కళ్ళు పారిన సంఘటన మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో చోటుచేసు కుంది. మండలం లోని చంటయ్యపల్లి గ్రామంలో ప్రకృతి ఓ కొత్త రహస్యం బయటపెట్టింది. పూర్వం బ్రహ్మంగారు చెప్పిన విధంగా కాలజ్ఞానంలో చెప్పిన విధంగా ఉసిరి చెట్టుకు కల్లుపారడం వింతగా ఉందన్నారు .సాధారణంగా తాటి, ఈత, వేప చెట్లకే కల్లు రావడం మనం చూస్తుంటాం. కానీ ఇటీవల చంటయ్యపల్లి గ్రామంలో ఉన్న ఉసిరి చెట్టుకు కల్లు వలె స్వచ్ఛమైన ద్రవం రావడం స్థానికులను ఆశ్చర్యంలో ముంచెత్తింది. గ్రామస్తులు చెబుతున్న దానిప్రకారం, ఆ చెట్టు నుండే రోజూ ఉదయం గంటల పాటు ఏదో మధురమైన సుగంధ ద్రవం చుక్కలుగా కింద పడుతుంటుంది. కొంతమంది దీన్ని రుచి చూసిన తర్వాత ఇది తాటి కల్లును తలపిస్తున్నదని అంటున్నారు. ఇది వింత మాత్రమేనా? లేక ఏదైనా అరుదైన జీనెటిక్ పరిణామమా? ఇది పరిశోధకుల ప్రశ్నగా మారింది. ప్రకృతిలో అద్భుతాలు ఎన్నో ఉన్నాయన్న మాటకు ఇది మరో ఉదాహరణగా మారింది..

## పోచమ్మ తల్లి, పోతరాజు స్వామి, బొడ్రాయి పున:ప్రతిష్ట మహోత్సవం..

**ముస్త్యాలపల్లి గ్రామంలో రేపటి నుండి మూడు రోజులు కార్యక్రమాలు**

**దామెర, మే 05 (ప్రజాజ్యోతి):**




హనుమకొండ జిల్లా దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి, పోతరాజు స్వామి మరియు బొడ్రాయి పున: ప్రతిష్ట స్థాపన మహోత్సవం రేపటి నుండి నిర్వహించనున్నట్లు గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం గణపతి హోమం మరియు గ్రామ తోరణ బంధం, గురువారం హోమం మరియు విగ్రహాల ఊరేగింపు, శుక్రవారం యంత్ర ప్రతిష్టాపన మరియు విగ్రహా ప్రతిష్టాపన జరుపనున్నారు. మూడు రోజులు ఎంతో వైభవంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ తదితరులు హాజరు అవుతారని కమిటీ సభ్యులు తెలిపారు.

## వల్లభాపూర్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ..

**చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి.**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతం..**



**ఎల్కతుర్తి మే 5 ( ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు వల్లభాపూర్ గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ మీడియాతో వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లబ్ధిదారులైన దగ్గు గోపాల్ రావు తండ్రి సమ్మ రావు కు 60.000లు అదేవిధంగా కోడం శ్రీధర్ తండ్రి వెంక్రట్రజం కు 60.000 చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరు గౌతమ్ తో పాటు సీనియర్ నాయకులు తంగేళ్లపల్లి కొమురయ్య, జక్కు రాజు, కృష్ణారావు, అంబాల బాబు, మామునూరు ప్రభాకర్, తోపాటు లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి దళితులకే ఇవ్వాలి

**-టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య**

**హసన్ పర్తి, మే-05(ప్రజాజ్యోతి):**



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఈసారి దళితులకు అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అధిష్టానాన్ని కోరారు. సోమవారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య మాట్లాడుతూ గత చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ పార్టీ కష్ట కాలాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటే దళితులు ఉన్నారని తెలిపారు.అధిష్టానం అగ్రకుల నాయకులకు టిక్కెట్లు ఇచ్చినా వారిని గెలుపించుకున్న ఘనత దళితులదన్నారు.ఉమ్మడి డీసీసీలో కూడా దళితులకు తగిన స్థానం దక్కలేదని చెప్పారు. ఇప్పటికయినా డీసీసీ అధ్యక్ష పదవిని దళితులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో.. సిద్దాపురం మాజీ సర్పంచ్ జట్టి యుగంధర్,కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య,జట్టి శ్రీధర్, అర్కేల్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఎల్కతుర్తి మే 5 ( ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లబ్ధిదారులైన తంగెళ్ల ప్రవీణ్ కుమార్ తండ్రి సాంబయ్య కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 31, 500 అలాగే ఇరిగేసి వెంకట్రావు తండ్రి రాజేశ్వరరావు కుటుంబానికి 19,500 రూపాయల చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ ఉపసర్పంచులు తంగేళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, ఆరేపల్లి ప్రభాకర్, కుక్కల ఎర్రయ్య, పల్లె రాజయ్య, బిల్లా ప్రభాకర్, సర్పద్దిన్ తంగెళ్ల రంజిత్, తోపాటు లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాది లాగా భాష మాట్లాడిన బండి సంజయ్

**సీపిఐ జాతీయ కార్యక సభ్యులు చాడవెంకటరెడ్డి**

**ఇళ్ల స్థలాలు అందించే వరకు సిపిఐ పార్టీ ఉద్యమాలు నడుపుతుంది**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**



**భీమదేవరపల్లి మే 5 ప్రజాజ్యోతి**
సిపిఐ 8వ మండలం మహాసభ మంచాల రామాదేవి, కొంగల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ముల్కనూర్ లో నిర్వహించారు. సోమవారం మండలంలోని ముల్కనూరు లో ఏర్పాటుచేసిన సిపిఐ మహాసభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ ఉద్యమాలకు.. పోరాటాలకు కేంద్ర బిందువుగా కొనసాగుతున్న సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించండి, ప్రోత్సహించండి ,ప్రజా సమస్యలకు పరిష్కారం కోసం సహకరించండి అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారత స్వతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ వేలాదిమంది కమ్యూనిస్టులను జైలకు పంపిన ఉరి ఉరితీసిన ఈ దేశానికి సంపూర్ణ.స్వతంత్రం ముఖ్యమని భావించి అనేక కుట్ర కేసులు భరాయించిన ముక్కవుని ధైర్యంతో స్వాతంత్రం సిద్ధించే వరకు విశ్రమించని పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు.దేశంలో భూ సంస్కరణ అమలు చేయాలని లక్షలాది ఎకరాలను పేదలకు పంచి ఇవ్వాలని భూ పోరాటాలు నడిపి పేదలకు సాగుభూములు ఇళ్ల స్థలాలు అందించే వరకు సిపిఐ పార్టీ.ఉద్యమాలు నడుపుతుంది..అంతరాలేని సమాజం కోసం కులమత తత్వానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా భారతదేశ ప్రజలు శాంతితో జీవించాలని సిపిఐ పార్టీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈశాన్య రాష్ట్రాలతో పాటు అనేక ప్రజలను చైతన్యం చేస్తూ కృషి చేసిన భారత.కమ్యూనిస్టు పార్టీ రైతుల వ్యవసాయ కూలీల కార్మికుల.. సమస్యలపై.. పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి కృషి చేసిన పార్టీని ఆదరించాలని ఉద్యమాలకు సహకరించాలని ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.ఉగ్రవాది లాగా భాష మాట్లాడిన కరీంనగర్ ఎంపీ కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని చదివి అందులో పొందుపరిచిన అంశాలను ఆచరించండి బండి సంజయ్ . కగార్ ఆపరేషన్ ను ఆపి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపండి, భారతదేశంలో శాంతిని నెలకొల్పండి అన్నారు . మావోయిస్టులు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని పేర్కొన్న కూడా వారితో చర్చలు జరిపే ప్రసక్తే లేదు ఐతే లొంగిపోండి అనే విషయాన్ని దాటవేసి ఉగ్రవాదులు మాట్లాడే భాష లాగా బండి సంజయ్ ది ఉన్నదని ప్రపంచంలో ఎక్కడైనా సమస్య ఉంటే ఇరువర్గాల మధ్య చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారు .అది తెలుసుకొని భారత రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలను.. అమలు కోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బండి సంజయ్ కృషి చేయాలని సిపిఐ.జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ నా,. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.ఊట్కూరు రాములు, కర్రే లక్ష్మణ్, కొట్టేపాక రవి, ఆదరి రమేష్, జురు సంపత్ యాదవ్, సుంచు కుమారస్వామ.మమత. గొర్రె బాబు. సంజీవ్ రెడ్డి, ఒకే. కృష్ణారెడ్డి,కిషన్,వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# దామెరలో ఖాతాదారులకు బ్యాంక్ సేవలు అందించాలి..

**టిజిబి జనరల్ మేనజర్ కు వినతి పత్రం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**

**దామెర, మే 05 (ప్రజా జ్యోతి):**



దామెర మండల కేంద్రంలో బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కోరారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ) ప్రధాన కార్యాలయంలోని జనరల్ మేనేజర్(1), టి.చంద్రశేఖర్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా దామెర మండల కేంద్రంలో ఖాతాదారులకు సేవలు అందించ వలసిన బ్యాంక్ శాఖను వరంగల్ లో ఏర్పాటు చేశారు. దీంతో సామాన్యులకు బ్యాంకు సేవలు అందటం లేదని పేర్కొంటూ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందచేశారు. దామెర మండల కేంద్రం ఏర్పాటై 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎలాంటి బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా సంబంధిత టీజీబీ ఉన్నతాధికారులు స్పందించి, దామెరలో బ్యాంక్ శాఖను ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డాక్టర్ పెసరు విజయచంద్రరెడ్డి తో పాటు బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్లు....

**-ఈ నెల 21తో ముగియనున్న గడువు -షెడ్యూల్ ప్రకటించిన ఉన్నత విద్యా మండలి**

**- మూడు దశల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు - వచ్చేనెల 30 నుంచి ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు**

**వరంగల్, మే 5:** రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీ సెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన ఈ నెల 2న షెడ్యూ ల్ విడుదల చేశారు. 'దోస్త్' ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో బకెట్ సిస్టమ్, రిజ ర్వేషన్లతో ప్రవేశాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 908 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లోని 3,93,467 సీట్ల కోసం తొలి దశ రిజిస్ట్రేషన్లు ఈ నెల 3 నుంచి ప్రారంభమై, మూడు విడతల్లో కొనసాగను న్నాయి. అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాగానే జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీ డియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకుంటే, మార్కుల ఆధారంగా ప్రవేశాలు చేపడతారు.

**జిల్లాలో ఏడువేల సీట్లు అందుబాటులో....**
జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మొత్తం 7,500 వరకు సీట్లు అందుబాటులో ఉన్నా యి. జిల్లా మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లం పల్లి పట్టణాల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రైవేటు కళాశాలలు 15 వరకు ఉన్నాయి. డిగ్రీ స్థాయిలో అన్ని గ్రూ పుల్లో చేరేందుకు విద్యార్థులు 'దోస్త్' ద్వారా దరఖా స్తులు చేసుకోవలసి ఉంటుంది. ఇందు కోసం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యా ర్థులు మొదటి దశలో రూ. 200 ఫీజు చెల్లించి రిజి స్ట్రేషన్ చేసుకోవాలి. ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నం బర్తో ఆన్‌లైన్‌లో తమ హాల్ టికెట్ నంబర్ (యూజర్ ఐడీ) ద్వారా లాగిన్ కాగానే ఆరు అంకెలుగల పాస్ వర్డ్ వస్తుంది. ఇందులో డిగ్రీలో ఉన్న ఏదైనా సబ్జెక్ట్ కోసం ఆప్షన్స్ ఇచ్చే అవకాశం ఉంది. తెలంగా ణలోని ఎనిమిది యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొందేందుకు ఈరిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది.

**మూడు దశల్లో అడ్మిషన్ ప్రక్రియ....**
మొదటి దశలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూ ర్తికాగానే ఈ నెల 29న సీట్ల కేటాయింపు అనంత రం 30 నుంచి జూన్ 6వ తేదీ వరకు సెల్ఫ్ రిపో ర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక అనంతరం వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకునేందుకు ఈ నెల 10 నుంచి 22 వర కు గడువు ఉంది. మూడో దశలో సీట్ అలాట్‌మెంట్ ఇదే నెల 29న ఉంటుంది. సీట్ల కేటాయింపులో వి ద్యార్థులకు అనుకూలమైన కళాశాల లేదా కోర్సు రా నిపక్షంలో తిరిగి వెబ్ ఆప్షన్స్‌కు వెళ్లే వెసులుబాటు కూడా ఉంటుంది. ఇందులో భాగంగా ఈ నెల 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, జూన్ 9న వెబ్ ఆప్షన్లకు వెళ్లవచ్చు. జూన్ 13న సీట్ల కేటా యింపు, జూన్ 18 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకా శం ఉంది. అలాగే మరో విడుత కూడా అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా జూన్ 13 నుంచి 19 వరకు రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, వెబ్ ఆప్షన్లు ఇచ్చుకొనేం దుకు అవకాశం కల్పించారు. జూన్ 23న సీట్ల కేటా యింపు ఉండగా, 28 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయా ల్సి ఉంటుంది. జూన్ 24 నుంచి 28 వరకు సీట్లు పొందిన విద్యార్థులంతా ఆయా కళాశాల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి విద్యార్థులకు ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు ప్రారంభమవుతాయి. పూర్తి వివరాల కోసం 'దోస్త్' జిల్లా కో ఆర్డినేటర్ ఎం కు మారస్వామిని 9963104959 నంబర్‌లో సంప్రదిస్తే అడ్మిషన్ ప్రక్రియలో అవసరమైన సమాచారం లభిస్తుంది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల,మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కథలాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన 1999-2000 సంవత్సరనికి చెందిన విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత మండల కేంద్రంలో నీ ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలన్నిటిని గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు,ఉపాధ్యాయులు భూమా చారి, అఖిల్ అహ్మద్, శ్రీనివాస్, అంజయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన ఎం డి రఫీ, రేష్మ ఫారజీన్,2 వార్డ్ కౌన్సిలర్ కు ఘనంగా సన్మానించారు. కోరుట్ల ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం డి రఫీ ను ఘనంగా సన్మానం చేసారు.

